తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
బుధవారం 28-8-2024 పేజీలు : 8

జిల్లా ఏర్పడి 8 ఏళ్లు అవుతున్నా ఇంతవరకు గిరిజ న సంక్షేమ శాఖ కార్యాలయాన్ని అధికారులు ఏర్పాటు చేయలేదు. జిల్లాలు ఏర్పడిన కొత్తలో తాత్కాలిక భవ నాల్లో జిల్లా కార్యాలయాలు కొనసాగాయి. ఆ తర్వాత 2022లో సమీకృత కలెక్టరేట్ ప్రారంభం అయింది. ఈ క్రమంలో కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులోని ఎఫ్-25 బ్లాక్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖకు కార్యాలయాలకు కేటాయించారు. మిగతా మూడు శాఖల కార్యాలయాలను అందులో ఏర్పాటు చేసుకోగా జిల్లా అధికారే లేకపోవడంతో ఎస్టీ సంక్షేమ శాఖ కా ర్యాలయం ఏర్పాటు కాలేదు. 8 ఏళ్లుగా పలు గిరిజ న, గిరిజన విద్యార్థి సంఘాలు ఎస్టీ కార్యాలయం ఏర్పాటు పై డిమాండ్లు చేస్తూ వస్తున్నా అధికారులు మాత్రం శ్రద్ధ వహించడం లేదు. జిల్లా వ్యాప్తంగా గిరిజనుల జ నాభా చాలా ఎక్కువగా ఉంటుంది. జిల్లాలోని 12 మం డలాల పరిధిలో 60 వేలకు పైగా గిరిజన జనాభా ఉం ది. కాని వారి సమస్య వినడానికి మాత్రం ఒక్క అధికా రి కూడా లేకపోవడం గిరిజనుల పట్ల అధికారులకు ఉన్న పట్టింపులేని తనానికి నిదర్శనంగా నిలుస్తోంది.



# గిరిజనుల గోడు వినేవారేరి?

- జిల్లాలో ఎస్టీ సంక్షేమ శాఖకు కార్యాలయం కరువు
- జిల్లా ఏర్పడి 8 ఏళ్లయినా పట్టించుకోని పాలకులు
- ఇన్‌చార్జులతోనే సరిపెడుతున్న సర్కారు
- సమస్యలను విన్నవించుకునేందుకు గిరిజనుల తిప్పలు

జిల్లాలో సుమారు 60 వేలకు పైగా గిరిజనులు ఉన్నారు. కాని వారి బాధలు చెప్పుకోవడానికి జిల్లాలో ఒక్క కార్యాలయం కూడా లేదు. వారికి ఏదైనా సమస్య వస్తే హనుమకొండకు వెళ్లాల్సి వస్తోంది. జిల్లా ఏర్పడి 8 ఏళ్లు అవుతోంది. అప్పటి నుంచి పలు గిరిజన, గిరిజన విద్యార్థి సంఘాలు ఎస్టీ కార్యాలయం కోసం డిమాండ్ చేస్తున్నా అధికారులు మాత్రం శ్రద్ధ వహించడం లేదు. ఇప్పటికైనా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు స్పందించి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని గిరిపుత్రులు కోరుతున్నారు.

---

# బాధితులకు సత్వర న్యాయం జరగాలి

**ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి**

**జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పలు కేసుల వివరాలను గురించి ఎస్సై నరేందర్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే



భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాధ్యతగా వ్యవహారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రిసెప్షన్ వర్టికల్ రికార్డును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ కేసులను త్వరితగతిన చేదించాలని, పోక్సో కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, యూఐ కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు ఎప్పటికప్పుడు రోజువారి పురోగతి సీసీ టిఎన్స్ నందు అప్లోడ్ చేయవలెను అన్నారు సీసీ కెమెరా లను అన్ని గ్రామాలలో అమర్చాలని అన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. సీఐ ఆత్మకూరు ఎస్సైలు, ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి: ఏఐకేఎస్



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**
ఆంక్షలు లేకుండా రూ. రెండు లక్షల వరకు గల రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రాబర్ట్ మాట్లాడారు. రుణమాఫీకి రాష్ట్రంలో 43 లక్షల పైగా రైతులు అర్హత సాధించగా, ఆగస్టు 15 నాటికి 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును చెల్లిస్తేనే రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఆంక్షలు పెట్టడమే కారణమన్నారు. రైతు పాస్ బుక్, బ్యాంకులో అప్పు ఖాతా పేర్లలో తప్పుల కారణంగా, రేషన్ కార్డు లేదని నెపంతో అప్పులు మాఫీ చేయలేదన్నారు. చాలా సహకార బ్యాంకులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అప్పులు మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతుల అప్పుల వివరాలని ప్రభుత్వానికి పంపలేదన్నారు.రైతుల రుణమాఫీకి బ్యాంకులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలామంది రైతుల అప్పు ఖాతాలో జమ కాలేదన్నారు. అర్హత ఉండి అప్పు మాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఇండ్లకు వెళ్లి విచారణ చేసి మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది అమలు కావడం లేదన్నారు. ప్రతి మండలంలో వందల కొద్ది అర్హత ఉన్న మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేస్తున్నారన్నారు. రుణమాఫీ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రుణాలు ఇవ్వటం లేదని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15000 ఇస్తామని ప్రకటించిన అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన తగదన్నారు. ఈ వర్షాకాలం సీజన్ అయిపోవస్తున్న ఇంకా తేల్చకపోవడం సరికాదన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) నాగేష్ కు వినతిపత్రం సమర్పించారు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ పట్టణ కమిటీలు ధర్నాకు మద్దతు పలికాయి. జే రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, ఎత్త మహేష్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏఈఓ శివకు ఘనంగా సన్మానం

**అక్షర విజేత వీపనగండ్ల:**
వీపనగండ్ల:వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తూ రైతులకు ఎల్లప్పుడూ సూచనలు సలహాలు అందిస్తున్న ఏఈఓల సేవలు మరువలేని వని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు మంగళవారం బదిలీపై చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామానికి వెళుతున్న ఏఈఓ శివ కుఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ గోపాల్ దీన్నే గోవర్ధనగిరి రంగవరం గ్రామాల ప్రజలకు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏడు సంవత్సరాలుగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో శివ చూపించిన చొరవ



అభినందనీయమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ లు విజయ్ కుమార్ గౌడు,మోహన్ రెడ్డి,రజిత, మహేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనలు వెంటనే ఇవ్వాలి



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కేటుదొడ్డి మండలంలో ఎంపీడీవో కృష్ణమోహన్ కితెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధం వినతిపత్రం ఇవ్వడం జరిగింది గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందిని మొత్తాన్ని పర్మినెంట్ చేయాలి గ్రామపంచాయతీ సిబ్బంది వేతనల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు ను కేటాయించాలి గ్రాంట్ నుంచి వేతనాలు ఇవ్వాలి గ్రామపంచాయతీ వర్కర్స్ కు నెలల తరబడి పెండింగ్ లో ఉన్న జీతాలు రాకుంటే ఏం తిని బతకాలి ఏలా పనిచేయాలి.జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధుల నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలి.ప్రతి నెల నెల జీతాలు చెల్లించాలి.మల్టీపర్పస్ వర్కర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలి 2 నెలలా నుండి 8 నెలలా వరకు పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనలను వెంటనే చెలించాలని గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందాని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనలు ఇవ్వాలని లేని యెడల రానున్న వర్షం కాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదాని హెచ్చరిస్తున్నాము.గ్రామ పంచాయతీ కార్మికులకు. మల్టిపర్పస్ విధానాని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000/- ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎం నర్సింలు వర్కర్స్ నరసప్ప నరసింహులు తిరుమల ఐలన్న నల్ల సామి భీమేష్ జయన్న లక్ష్మి నరసమ్మ కురువ పెద్ద వీరన్న మస్యప్ప తదితరులు పాల్గొన్నారు విప్లవాభినందలతో జమ్మిచేడ్ కార్తీక్జీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

## గ్రామ పంచాయతీ కార్మికుల
# సమస్యలు పరిష్కరించాలి

**డిఎల్‌పిఓకి వినతి పత్రం అందజేత**

**ప్రతినెల మొదటి వారంలోని జీతాలు ఇవ్వాలని డిమాండ్**

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**
వనపర్తి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మంగళవారం ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లో డిపిఓ ఆఫీస్ లో డి ఎల్ పి ఓ కు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి. జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోని జీతాలు చెల్లించాలని కార్మికులకు కనీస వేతన 26,000 ఇవ్వాలని పిఎఫ్. ఈఎస్ఐ.సౌకర్యం కల్పించాలని. కార్మికులకు గుర్తింపు కార్డులు గ్రామపంచాయతి ద్వారా ప్రభుత్వమే ఇవ్వాలని. విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు 40 లక్షలు చెల్లించాలని. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. గ్రామపంచాయతీ కార్మికులకు పెనుబారంగా శాపంగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని. వారాంతపు సెలవులు ఇవ్వాలని. చదువుకున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులపై రాజకీయ వేధింపులు. అక్రమ తొలగింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు నారాయణ.శాంతన్న.శ్రీను.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు..

# సీసనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ సాకేత్ రెడ్డి

**అక్షర విజేత ఎర్రుపాలెం:**




వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించి మీ ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని బనిగండ్లపాడు పీహెచ్ సి వైద్యులు సాకేత్ రెడ్డి మండల ప్రజానీకానికి తెలిపారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామం లో మంగళవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ సాకేత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణములో ప్రజలు తగు ఆరోగ్య సూత్రాలను పాటించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని ఆయన పేర్కొన్నారు,దగ్గు,జలుబు, ఒళ్ళు నొప్పులు,జ్వరం లాంటి వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 70 మందిని పరీక్షించి వారికి వివిధ రకాల వ్యాధి లక్షణాలు కలిగిన రోగులను గుర్తించి,మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ సమీర,సూపర్వైజర్ కే వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం సుగుణ,నరేష్,ఆశా కార్యకర్తలు రాణి,మాణిక్యం, రోగులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో పట్టణంలో సంబరాలు




**అక్షర విజేత గద్వాల టౌన్**
చివరికి ధర్మమే గెలిచింది,కవితకు బెయిల్ మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేసిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు,ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గత ఐదు నెలల తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడం ఎంతో సంతోషకరమని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు.కవిత బెయిల్ మంజూరు తో గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌక్ లో బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి,స్వీట్లను తినిపించుకొని,సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ,ఎమ్మెల్సీ కవిత కి సుప్రీంకోర్టులో బెయిల్ మంజూరు కావడం చాలా సంతోషకరమని అన్నారు.కవిత కు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. రాజకీయ కుట్రతోనే ఎమ్మెల్సీ కవితని అరెస్టు చేసిన,కోర్టులో ధర్మమే గెలిచింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మద్దెలబండ శేఖర్ నాయుడు,మోనేష్,తిమ్మప్ప గౌడ్,తిరుమలేష్, ఎల్కూర్ మునప్ప,ఆబ్బు,బీచుపల్లి, భాస్కర్,శివ,ఆన్సర్, మహబూబ్,సూరి, నరసింహులు,కామేష్, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## 29న నిరుద్యోగులకు జాబ్ మేళా

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకు లకు పారమౌంట్ బిల్డింగ్ సొల్యూషన్స్, భారత్ మోటో కార్పొరేషన్ సంస్థల్లో పని చేయుటకు 100 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29న స్థానిక మండల పరిషత్ కార్యాలయం చుంచుపల్లిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీ రామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్డర్ ఫిట్టర్ సూపర్వైజర్స్ ట్రైనీ ఇంజనీర్స్ ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్ పోస్టులకు ఐటిఐ డిప్లమా మెకానికల్ బిటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. జిల్లాలోని 18 నుండి 35 సంవత్సరాలలో వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ లతో హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో గట్టు మండల కేంద్రంలో సంబరాలు

**అక్షర విజేత గట్టు**
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గత ఐదు నెలల తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడంతో జోగులాంబ గద్వాల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు గట్టు మండలం కేంద్రం బస్టాండ్ ఆవరణలో బాణసంచ కాల్చి,స్వీట్లను తినిపించుకొని, సంబరాలను,జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ వెంకటేష్,ఎస్ రాము,రాజు నాయుడు,బాసు గోపాల్,రొల్లి కృష్ణ,గురు,బాసు,సూరి,రాజగోపాల్,కర్రెప్ప,దోర్నాల వీరేష్, బెంజిమాన్,బండారి శాంతప్ప,బ్రహ్మి,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కళతప్పుతున్న శ్రీరామచంద్ర ఆర్ట్స్ కాలేజీ

- పాత బిల్డింగ్ లో ములుగుతున్న ఫర్నిచర్
- చుట్టూ పిచ్చి మొక్కలు చెత్తాచెదారం
- పరిసర ప్రాంతాల్లో విష సర్పాల సంచారం
- భయాందోళనలో విద్యార్థిని విద్యార్థులు
- పాత భవనాలను తొలగించాలని వేడుకోలు
- క్రీడా మైదానం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
ఎంతో చరిత్ర కలిగిన ఈ కాలేజ్ అభివృద్ధి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇక్కడ చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నంత స్థాయిలో ఉన్నారు. అలాంటి కళాశాల నేడు అనేక సమస్యలతో సతమతమవుతుంది. విద్యాలయ ఆస్తులకు సైతం చెదలు పట్టి దర్శనమివ్వడం కలవర పెడుతున్న పరిస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో ఉన్న శ్రీ రామచంద్ర ఆర్ట్స్ సైన్స్ కాలేజీ సమస్యలకు నిలయంగా నిలుస్తోంది. 1964 సంవత్సరంలో కాలేజీ ప్రారంభం కావడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు అనేకమంది విద్యార్థిని విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత స్థాయిలో నిలవడమే కాకుండా అనేక బహుమతులు గెలుచుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ కళాశాలలో బీకాం కంప్యూటర్ బిఎ బీఎస్సీ ఫిజికల్ అండ్ లైఫ్ కోర్సులు నడుస్తున్నాయి. ప్రస్తుతం ఈ కాలేజీలో సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే పాత బిల్డింగులు కాలం చెల్లడంతో దీనికి ఆల్టర్నేట్ గా 2017 సంవత్సరంలో అదనపు గదులు నిర్మించి విద్యను బోధించడం జరుగుతుంది. కాలేజీ పాత భవనాలు శిథిలావస్థలో ఉండగా నేటి వరకు వాటిని కూల్చివేయకుండా వదిలేయడం వల్ల ఫర్నిచర్ ఇతర సామాగ్రికి చెదలు పడుతున్న దుస్థితి నెలకొంది. శిథిలావస్థలో ఉన్న భవనాలకు సంబంధించిన పాత ఫర్నిచర్ ను తొలగించి వాటికి వేలంపాట నిర్వహిస్తే వచ్చిన నిధులతో కాలేజీ అభివృద్ధికి ఖర్చు పెట్టే అవకాశం ఉన్నా కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాత భవనాల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ఉండడం వల్ల విష సర్పాలు సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కాలేజీ భూమి కొంత గతంలో ఆక్రమణకు గురైన విషయం తెలిసిందే. రామచంద్ర ఆస్తులు చెదిరిపోకుండా కరిగిపోకుండా ఉండాలంటే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కాలేజీ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**కాలేజ్ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపిస్తాం..**
శ్రీ రామచంద్ర ఆర్ట్స్ సైన్స్ కాలేజీ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించడానికి సిద్ధమవుతున్నామని కొంతమంది లెక్చరర్లు తెలిపారు. పాత భవనాలను తొలగించాలని ఇటీవల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. నిధులు మంజూరు అయితే పాత భవనాలను కూల్చివేసి కాలేజీకి మళ్లీ పూర్తిస్థాయిలో పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.



# పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనలు వెంటనే ఇవ్వాలి

**అక్షర విజేత కేటిదొడ్డి**
తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యూ అనుబంధ%శీ% జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ,ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కేటుదొడ్డి మండలంలో ఎంపీడీవో కృష్ణమోహన్ కి,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యూ అనుబంధం వినతిపత్రం ఇవ్వడం జరిగింది,గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందిని మొత్తాన్ని పర్మినెంట్ చేయాలి. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు ను కేటాయించాలి గ్రాంట్ నుంచి వేతనాలు ఇవ్వాలి అని పేర్కొన్నారు గ్రామపంచాయతీ వర్కర్స్ కు నెలల తరబడి పెండింగ్ లో ఉన్న జీతాలు రాకుంటే ఏం తిని బతకాలి ఏలా పనిచేయాలి,జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధుల నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలి ప్రతి నెల మల్టీపర్పస్ వర్కర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలి. రెండు నెలల నుండి ఎనిమిది నెలల వరకు పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనలను వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూపుతుందాని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ




సిబ్బందికి వేతనలు ఇవ్వాలని లేని యెడల రానున్న వర్షం కాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదాని హెచ్చరిస్తున్నాము,గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టిపర్పస్ విధానాని రద్దు చేసి పీఎఫ్,ఈఎస్ఐ,సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000/-ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఐ ఏఫ్ టి యూ జిల్లా నాయకులు ఎం నరసింహులు వర్కర్స్ నరసప్ప నరసింహులు తిరుమల ఐలన్న నల్లసామి భీమేష్ జయన్న లక్ష్మి నరసమ్మ కురువ పెద్ద వీరన్న మస్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీకై రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ధర్నా

**షరత్తు లేని రుణమాఫీ అమలు చేయాలి రైతు సంఘం నేత బాగం**

**చివరి రైతు ఖాతాకు రుణమాఫీ రైతులు ఆందోళన చెందవద్దు మంత్రి తుమ్మల**



**అక్షర విజేత ఖమ్మం:**
షరత్తు, నిబంధనలు లేకుండా సత్వరం 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా రాష్ట్ర రైతుసంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీప్రదరవ్శన నిర్వహించారు. వందలాదిగా తరలి వచ్చిన రైతులు వి.వెంకటాయపాలెం నుంచి నూతన కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనతో వైరా ఖమ్మం రోడ్లో ట్రాఫిక్ నిలిచి పోయింది. కలెక్టరేట్ ఎదుట ఆందోన నిర్వహించారు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం రెండు గంటల పాటు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన రైతులను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ రుణమాఫీ అమలులో జాప్యం రైతుల పాలిటి శాపంగా మారిందన్నారు. రకరకాల కొర్రెలు పెడుతూ రుణమాఫీ అమలు చేయడం పై రైతుల్లో ఆందోళన నెలకొన్న నేపద్యం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపు నిచ్చినట్లు హేమంతరావు తెలిపారు. రాష్ట్రం మొత్తం 50శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఖమ్మం జిల్లాలో మాత్రం కేవలం 30 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ప్రభుత్వ రుణమాఫీ ప్రక్రియను స్వాగతిస్తూనే సత్వర అమలుకు సిపిఐ, రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాయన్నారు. 42 లక్షల ఖాతాలలో జమ కావలసి ఉండగా అది జరగలేదన్నారు. ఎప్పటి వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేస్తారో ప్రభుత్వం ప్రకటించక పోవడం శోచనీయం అన్నారు. లక్ష లోపు ఖాతాలే ఇప్పటి వరకు పూర్తి కాలేదని హేమంతరావు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. రేషన్కార్డులు లేని వారికి ఫహాణీలపై రుణాలు తెచ్చుకున్నవారికి మాఫీ కావడం లేదని ఈ నిబంధనను తక్షణం ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 30 తేదీలోపు 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని, రెండు లక్షలకు పైబడిన రైతులకు ఎటువంటి చెల్లింపులు లేకుండానే రుణమాఫీని అమలు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రుణమాఫీ ప్రక్రియను సాగదీయకుండా పూర్తిచేసే చర్యలు సత్వరమే చేపట్టాలన్నారు. రూ.31వేల కోట్ల రుణ మొత్తానికిగానుకేవలం రూ.18 కోట్లు మాత్రమే జమ చేశారని, అందోలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ.12 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలోకి చేరాయని హేమంతరావు తెలిపారు. 6 వేల కోట్ల రూపాయలను తక్షణమే రైతు ఖాతాలో జమచేసే విధంగా చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. రుణమాఫీ విషయం మై రాష్ట్ర మంత్రి వర్గం తక్షణం సమావేశమై రూ.2లక్షల పైబడి రుణాలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలని హేమంతరావు కోరారు. పంటల బీమా లేని కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదని పంటల బీమాను వర్తింప చేయాలని హేమంతరావుకోరారు. రైతు భరోసా ఇప్పటికే ఖరీఫ్ లో అమలు కాలేదని రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకొని సత్వర అమలుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

**చివరి ఖాతాకూ రుణమాఫీమంత్రి తుమ్మల.**

రాష్ట్రంలో 41,78,892 మంది రైతులు 40 బ్యాంకుల ద్వారా 5782 బ్రాంచి ల నుండి రుణాలు తీసుకున్నారని అందుకాను ప్రభుత్వం రూ.31 వేల కోట్లను కేటాయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 12 డిశంబర్ 2018 నుండి 9 డిశంబర్ 2023 వరకు తెలంగాణ రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆప్రక్రియ అమలు అవుతుందన్నారు. కలెక్టరేట్ వద్ద పూర్తిస్థాయి రుణమాఫీ కోరుతూ సి.పి.ఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా నుద్దేశించి తుమ్మల మాట్లాడుతూ ఇప్పటి వరకు 12 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల నుంచి తిరిగి రుణాలుగా పొందారని, మిగిలి ప్రక్రియను కూడా పూర్తిచేస్తామన్నారు. కుటుంబ నిర్ధారణ జరగకనే రుణ మాఫీ ఆలస్యం అవుతుంది తప్ప ప్రభుత్వ పరంగా ఎటువంటి ఇబ్బంది లేదని తుమ్మల స్పష్టం చేశారు. మంగళవారం నుంచి వ్యవసాయాధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించి అక్కడే కుటుంబ సభ్యుల పోటోలను యాప్ లో అప్ లోడ్ చేస్తారని తద్వరా రుణమాఫీ మొత్తం రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. రేషన్ కార్డులు, పాస్పుస్తాకాలు లేక పోయినా రుణమాఫీ అమలు అవుతుందని ఆయన తెలిపారు. 2 లక్షలకు పైబడిన రైతులు, రెండు లక్షలకు పైగా ఉన్నా మొత్తాన్ని బ్యాంకులో చెల్లిస్తే నే ప్రభుత్వం తరపున 2 లక్షలు జమచేస్తామని తుమ్మల తెలిపారు. ప్రభుత్వం దీనికి సంబంధించి వివరాలను త్వరలో విడుదల చేస్తామని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆయన హామీ ఇచ్చారు. రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ విషయంలో రైతులు ఎటువంటి అనుమాలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తిగోవిందరావు, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, సి.పి.ఐ, రైతు సంఘం నాయకులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంటేశ్వరరావు, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, సి. హెచ్. సీతామహాలక్ష్మి, పుచ్చకాయల సుధాకర్, బెజవాడ రవి, మందడపు రాణి,తోట రామాంజనేయులు, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ఎడ్లపల్లి శంకరయ్య, బానోత్ రామ్కోటి, కూచిపుడి రవి,పావులూరి మల్లిఖార్జున్, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, యంగల ఆనందరావు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, యనమాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరు వినతి**

సత్వరం అర్హత కలిగిన ప్రతిరైతుకు రుణమాపీ వర్తింప చేయాలని కోరుతూ సి.పి.ఐ, సి.పి.ఎం రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ముజ్మాలాఖాన్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ, రైతు సంఘం నాయకులు బాగం హేమంతరావు, మహ్మద్ మౌలనా, దొండపాటి రమేష్, కొండపర్తిగోవిందరావు, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు.గద్వాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 20మంది దివ్యంగులకు చెందిన ఎలక్ట్రికల్ బాటరీ ట్రై సైకిళ్లను జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సేవసంఘమ్ అధ్యక్షులు టెంకాయల చంటి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన అలింకో సంస్థ ద్వారా ప్రభుత్వ గుర్తుంపు పొందిన సదరం సర్టిఫికెట్ 80 శాతం వైఖల్యం కలిగి ఉన్న దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు.

## జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులతో నడిగడ్డ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన సరితమ్మ



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
నడిగడ్డ ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ జమదగ్ని సమేత జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరైన్నారు.అంతకుముందు శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ మరియు పరశురామ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులతో నడిగడ్డ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని,రైతులు పండించే పంటలు అధిక లాభాలను ఆర్జించి,ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ములమ్మ సురేష్, ఆనంద్,తిమోతి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు,నాగరాజు,జమ్మిచేడు రాము,వెంకట్రాములు, రవి,వెంకటేష్,కుర్మన్న,కొండపల్లి ఈశ్వర్,ఓబులోనిపల్లి పరుశరాముడు, సమి,రంగస్వామి గౌడ్ తదితరులుఉన్నారు.

## ప్రకాష్ నగర్లో సిసి రోడ్, స్టోర్మ్ వాటర్ బ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తుమ్మల

**అక్షర విజేత ఖమ్మం :**



ఈరోజు ప్రకాష్ నగర్ 29,వ డివిజన్ నందు దాదాపు 95 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ మరియు సి.సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నగర మేయర్ పునకొల్లు నీరజ ,డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు ,సాదు రమేష్ రెడ్డి ,తుపాకుల ఎలగొండ స్వామి ,పాలెపు వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ కొప్పెర సరితబి ఉపేందర్,మేడారపు వెంకటేశ్వర్లు గజ్జల వెంకన్న ,లకావత్ సైదులు, ఎండి ఖాదర్ బాబా చోటే బాబా,కోసూరి రమేష్ , ప్రతిభ రెడ్డి ,బాణాల లక్ష్మణ్,బొమ్మ ఉదయ్ గారు,మందరపు బ్రహ్మారెడ్డి , తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు





**అక్షర విజేత చిన్నంబావి**
వనపర్తి జిల్లా, చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు పోచమ్మ పండుగ ఘనంగా, బంధువులు, స్నేహితులు మధ్య ఉత్సాహం గా జరుపుకున్నారు. గ్రామస్తులు బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ప్రజలు పోచమ్మకు బోనంతో పాటు మేకపోతులు, పొట్టేలు, కోళ్లతో ముక్కలు తీర్చుకొని గ్రామ దేవత పోచమ్మ తల్లి కి నైవేద్యం సమర్పించారు. పోచమ్మ తల్లీ గ్రామ ప్రజల పై చల్లని దీవెనలు అందించాలని కోరుకున్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం బంధుమిత్రులను, ఆడపడుచులను పిలిచి పోచమ్మ పండగను ఘనంగా నిర్వహించి మొక్కలు తీర్చుకొని పోచమ్మ ను పూజించడం అనావహితీ గా వస్తున్న ఆచారం. పోచమ్మ కు బోనం తో పూజించడం, నైవేద్యం సమర్పించి, డప్పు వాయిద్యాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి కొత్త కోరికలతో పోచమ్మను వేడుకుంటారు. గ్రామ యువతీ, యువకులు, ఆడపడుచులు, పిల్లలు, మహిళలు బోనాలతో ఆగరంగా వైభవంగా ఆటపాటలతో బయలుదేరి పోచమ్మకు బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆడపడుచులు, యువతీ, యువకులు, మహిళలు పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షర విజేత కృష్ణ**
కృష్ణా మండల పరిధిలోని గుడేబల్లూరు గ్రామంలో ని మార్గదర్శ విద్యాలయం ఆధ్వర్యంలో శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో పాలవుట్ల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ భగవాన్ కి ప్రత్యేక పూజలు మహా మంగళహారతి పురోహితుల వేదమంత్రాల మధ్య నిర్వహించారు. అనంతరం వాహనంపై శ్రీకృష్ణ భగవానుని ఉత్సవ విగ్రహాన్ని ఉంచి మార్గదర్శి పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు, శ్రీకృష్ణ, గోపికల, వేషధారణలతో కోలాటం,సంస్కృతి కార్యక్రమాలతో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పాలుట్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికుల
# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**అక్షర విజేత నేలకొండపల్లి**
నేలకొండపల్లి హెల్త్ కమిటీ కేర్ సెంటర్ లో పనిచేస్తున్నా స్వీపర్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులకు గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,, ప్రభుత్వ రంగాల్లో పనిచేసేటువంటి కార్మికులందరికీ సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఈరోజు సూపర్డెంట్ కేసగాని రాజశేఖర్ గౌడ్ కి ఐఎఫ్టియు తెలంగాణ ప్రగతిశీల గవర్నమెంట్ హాస్పటల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల అశోక్, ఐఎఫ్టియు పాలేర్ ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ లు మాట్లాడుతూ చాలీసాలని వేతనాలతో జీవిస్తున్నటువంటి కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికుల కుటుంబాలు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ప్రతిరోజు 500 మంది విష జ్వరాలతో ఇతర రకాల జబ్బులతో వస్తున్నటువంటి రోగాలకు సేవలు అందిస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకపోగా పని భారం పెరగడంతో



కార్మికులు కూడా అనారోగ్యం పాలవుతున్నటువంటి పరిస్థితి ఉన్నది, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతం చట్టం అమలు చేయాలని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, హిరాలాల్, సైదావాలి, పగిడికత్తులశ్రీలత,అనిత,రంగమ్మ,వీరాకుమారి, కమలమ్మ, సుజాత,యశోద, జి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**
వనపర్తి సిపిఎం జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ధరణి అమలు చేశారని గుర్తు చేశారు. చాలా సమస్యలచ్చాయనీ. కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పేరుతో అమలు చేయబోతున్నదని అన్నారు. గొప్ప చట్టం తెస్తామంటూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్తున్నారని గుర్తు చేశారు. పేదలు, గిరిజనులు, చిన్న రైతుల భూములు ఎవరెవరికో పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు, అన్యాక్రాంతం అయిన భూములు పెద్దవారు కంక్లూజివ్ గ్యారెంటీ టైటిల్‌ను పొందుతారని వివరించారు. అక్రమాలు చట్టబద్ధం అవుతాయని చెప్పారు. జాగ్రత్తలు తీసుకోకపోతే పేదరైతులు తీవ్రంగా నష్ట.పోతారని అన్నారు. ధరణిపై కమిటీ వేశారనీ, ఆ నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. దానిపై రైతులతో చర్చించాలని కోరారు. కౌలురైతులు, చిన్న రైతులు, అన్యాక్రాంతం అయిన భూములను సేద్యం చేసుకుంటున్న వారికి, అసైన్డ్ భూముల రైతులకు నష్టం కలుగుతుందన్నారు. కబ్జా భూములు సొంతం చేసుకునే అవకాశముందని చెప్పారు. వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భూ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవద్దనీ, అఖిలపక్షాన్ని పిలవాలని వారు డిమాండ్ చేశారు. రుణమాఫీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటలయుద్ధం కొనసాగుతున్నదని చెప్పారు. అసలు సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందనీ, రూ.18 వేల కోట్లు జమ చేశామంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




ప్రకటించారని గుర్తు చేశారు. రూ.31 వేల కోట్లు జమ చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇంకా 40 శాతం రుణమాఫీ కాలేదని చెప్పారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలనీ, రూ.రెండు లక్షల్లోపు అందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనకు వెళ్తే సీపీఐ(ఎం) నాయకుల అరెస్టులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. గతంలో కేసీఆర్ వెళ్లినా ఇదే తరహాలో ఉండేదని అన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా ప్రజాసమస్యలపై మాట్లాడేది సీపీఐ(ఎం) నాయకులేనని అర్థమవుతున్నదని చెప్పారు. అరెస్టులు, నిర్బంధాలతో సమస్యలు పరిష్కారం కాబోవని అన్నారు. కేసీఆర్ పద్ధతినే రేవంత్‌రెడ్డి అమలు చేయడం సరైంది కాదన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నా చేయనున్నట్టు ప్రకటించారు. రైతుభరోసా అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే అమలు చేయాలని కోరారు. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. హైడ్రా... డ్రామా కావొద్దని అన్నారు. ఆక్రమణలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ముందు హడావుడి చేసిందనీ, రేవంత్ ప్రభుత్వం ఆరంభ శూరత్వానికే పరిమితం కావొద్దని సూచించారు. సెబీ చైర్మెన్ రాజీనామా చేయాలనీ, లేదంటే కేంద్ర ప్రభుత్వమే ఆమెను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, జిఎస్ గోపి, జిల్లా నాయకులు ఎం రాజు, ఎం కృష్ణయ్య, ఆర్ఎన్ రమేష్, ఎస్ రాజు, వెంకటేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన

**అక్షర విజేత బోనకల్ :** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని 401 సర్వేనెంబర్ లో గల 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కొరకు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్ ఆర్ అండ్ బి ఏ ఈ శంకర్రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్ , సర్వేయర్ కృష్ణ ,రికార్డ్ అసిస్టెంట్ మైసూర్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మ వారికి పట్టువస్త్రాలు
# సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



అక్షర విజేత గద్వాల్ టౌన్
ఆలయ కమిటీ చైర్మన్,ఈవో,వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులు కు ఘనస్వాగతం శ్రీజమదగ్ని సమేత శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము ప్రత్యేక పూజలు హాజరైన ఎమ్మెల్యే దంపతులు గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు శ్రీ శ్రీ శ్రీ జములమ్మ పరశురాముడు స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ జమదగ్ని సమేత శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.దేవాలయంలో ఎమ్మెల్యే కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి వేద పండితులు చే సాంప్రదాయబద్ధంగా శ్రావణమాసం చివరి మంగళవారం పురస్కరించుకొని పచ్చటి పందిరిలో లోక జనని జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము కళ్యాణం కమనీయం మంగళ వాయిద్యాలతో నిర్వహించడం జరిగినది.ఎమ్మెల్యే దంపతులను ఆలయ చైర్మన్ ,ఈఓ శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం లో 4వ వార్షికోత్సవంలో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.జములమ్మ అమ్మవారి దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు ఈ జములమ్మ అమ్మవారిని దర్శించుకుని విచ్చేస్తుంటారు వారికి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ భవిష్యత్తులో జములమ్మ అమ్మవారి పుణ్యక్షేత్రంగా ఏర్పడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. జాతరకు, కళ్యాణోత్సవము వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం, నడిగడ్డ ప్రాంతంలో రైతులకు సకాలంలో వర్షాలు పండాలి. రైతుల పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావాలి, రైతు అభివృద్ధి చెందాలి, వ్యాపార వ్యవహార, విద్యా వైద్య రంగాలలో కూడా సి.ఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలి. అదేవిధంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగినది.దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్ పర్సన్ గాయత్రి సతీష్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సత్య రెడ్డి, జి. వేణుగోపాల, ఆలయం కమిటీ డైరెక్టర్స్ అభిలాష్, ఓం ప్రకాష్, నాయకులు గోవిందు, భగీరథ వంశీ ధర్మ నాయుడు, శంకర్, వీరేష్, మౌలాలి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణమాఫీపై రైతులు మధ్యవర్తుల మాటలు నమ్మవద్దు

**ఏ సందేహం ఉన్న వ్యవసాయ అధికారులు, బ్యాంకులను సంప్రదించండి**

**-ముదిగొండ APGVB బ్యాంకు మేనేజర్ రవిచంద్ర**



అక్షర విజేత ముదిగొండ
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీపై రైతులు మధ్యవర్తుల మాటలు నమ్మి అపోహలకు, ఆందోళనలు గురికావద్దని ముదిగొండ ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ రవీంద్ర ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వారి గ్రామ పరిధిలో గల బ్యాంకుల నుండి, సొసైటీ నుండి తీసుకున్న రుణాల వాటి రుణమాఫీలపై ఎటువంటి సమాచారమైన, సందేహాలను వాటి పరిష్కారానికై నేరుగా బ్యాంకుకు, సొసైటీకి, వ్యవసాయ అధికారుల దగ్గరకు మాత్రమే వెళ్లాలని తెలిపారు. రైతులు వెళ్ళుముందు అ బ్యాంక్ పాసుబుక్, అధార్ కార్డు, పొలం పాసుబుక్ ను వెంట తీసుకొని రాగలరు అన్నారు. రైతులకు బ్యాంకులోని ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉంటున్నారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రుణమాఫీ పొందినవారు మరల రుణాలు కావాలంటే తీసుకోవచ్చని అందుకు గాను వన్ బి, ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్, రెవిన్యూ స్టాంపు, పాసు పోటోలు తీసుకొని రావాలన్నారు. ఏవరైనా మేము మీకు రుణమాఫీ చేపిస్తామని దానికి కొంత ఖర్చు అవుతుందని డబ్బులు వసూళ్ళకి పాల్పడిన అట్టి వ్యక్తులపై వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.

**రెగ్యులర్‌గా రెన్యువల్ చేసుకుంటే బ్యాంకుల ద్వారా అనేక ప్రయోజనాలు..**

రుణాలు పొందిన రైతులు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకుంటే అధిక వడ్డీ నుండి విముక్తి పొందటమే కాకుండా ఎటువంటి ఇబ్బందు లేకుండా రుణమాఫీ వస్తుందని, రెన్యువల్ చెయ్యకపోవడం వలన బ్యాంకుకు అదనపు వడ్డీ చెల్లించడమే కాక రైతులే నష్టపోతున్నారని, అంతే కాకుండా బ్యాంకు నుంచి పొందే అనేక ప్రయోజనాలను కూడా పొందే అవకాశం కోల్పోతారన్నారు. కేవలం ఏపీజీవీబీ బ్యాంకు నందు ఇప్పటికే మండలంలో 1050 మంది రైతులు రెన్యువల్ చేసుకొని రుణమాఫీ పొందారని, ఇంకా 380 మంది రైతులు రెన్యువల్ చేసుకోలేదని అందువల్ల అందులో కొంతమంది రైతులకు ఇంకా రుణమాఫీని అందలేదని తెలిపారు. మిగిలిన రైతులు కూడా వెంటనే బ్యాంకులను సంప్రదించి రెన్యువల్ చేసుకొని రుణమాఫీ పొందాలని కోరారు. రెన్యువల్ చెయ్యకుండా కొంత రైతులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికి రెన్యువల్ పై ఎన్నో విధాలుగా అవగాహన కల్పించిన కూడా రెన్యువల్ చేయటం లేదని, దీని వలన బ్యాంకుకు అనవసరంగా అధిక వడ్డీ చెల్లించటమే కాక, రైతులు రుణమాఫీ పొందే అవకాశం కూడా కోల్పోతున్నారని, ఇప్పటికైనా రెన్యువల్ చేసుకొని రైతులు వెంటనే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని పొందగలరని కోరారు.

# కుక్కలు బాబోయ్ కుక్కలు

**ఇండ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్న జనం**

**ఏ వీధి చూసిన దర్శనమిస్తున్న గ్రామ సింహాలే**

అక్షర విజేత గద్వాల్ టౌన్



గ్రామసింహాల నుంచి రక్షించండి మహా ప్రభో అని వేడుకుంటున్న ప్రజానీకం గద్వాల మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏ వార్డులో ఏ వీధిలో చూసినా గుంపులు గుంపులుగా కుక్కలు కనబడుతుండటంతో స్కూల్ కి వెళ్లే పిల్లలను కుక్కలు ఏమి చేస్తాయో అని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కుక్కల బెడదను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు అహ్మద నగర్ కాలనీలో కుక్కల భయానికి ఇళ్ల నుంచి బయటికి రావాలంటే కాలనీవాసులు భయపడుతున్నారు. ఇంటి ముందర పిల్లలు ఆడుకోలేకపోతున్నారు. ఇంటి ముందర కుక్కల గుంపు చూసి ఇంటి యజమానులు గేట్లకు లాక్ వేసి లోపలే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడదనుంచి రక్షించాలని కోరుతున్నారు.

## గౌడ్స్ టీ హబ్ ప్రారంభించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ

అక్షర విజేత గద్వాల్ టౌన్



గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా హిందువాసి సుదీర్ గౌడ్ ఏర్పాటు చ గౌడ్స్ టీ హబ్ ను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ యువత పోటీ ప్రపంచంలో అత్యంత కీలక పాత్ర పోషించి,స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకుని ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను
## పంపిణీ చేసిన సరితమ్మ



అక్షర విజేత గద్వాల్ టౌన్
గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్యారి చందు నాయక్ 22,500,బేబీ %ఖ్ఫవ% 42,000,సునీతా పెద్ద క్రిష్ణ 15,000,మసీన తాస్కిన్ సాదిక్ 11,000,ఉదయ్ కుమార్ రెడ్డి 60,000,క్రిష్ణ రెడ్డి 9500 లకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఊరేగింపు ఉట్లు కొట్టి సంబరాలు**



**అక్షర విజేత / పెంట్లవెల్లి**

గోపాలపురం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు గోపాలకృష్ణ యాదవ కమిటీ అధ్యక్షులు గురుకు ఆంజనేయులు వైస్ ప్రెసిడెంట్ మేకల వెంకటస్వామి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మంగళ వారం భక్తిశ్రద్ధలతో కృష్ణుడి ఆలయాల్లో పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పురవీధులలో శ్రీకృష్ణుని ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కృష్ణుడు రుక్మిణి, రాధ వేశాలలో నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు తదుపరి ఉట్టికొట్టే కార్యక్రమంలో స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు గురుకు ఆంజనేయులు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మేకల వెంకటస్వామి యాదవ్, మేకల గోపాల్ యాదవ్, మేకల కురుమయ్య యాదవ్, మేకల కృష్ణయ్య యాదవ్, గుమ్మడం రాముడు యాదవ్, కటారి వెంకటస్వామి యాదవ్, వీరయ్య యాదవ్, కటారి కాశీం యాదవ్, కాటారి ఉషాను యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు,

## వీపనగండ్ల మండల కేంద్రంలో

# ఘనంగా బోనాల పండుగ

**అక్షర విజేత వీపనగండ్ల:**



వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలల లో గ్రామ ప్రజలు పోచమ్మ పండుగ ఘనంగా, బంధువులు, స్నేహితులు మధ్య ఉత్సాహంగా జరుపుకున్నారు. గ్రామస్తులు బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ప్రజలు పోచమ్మకు బోనంతో పాటు మేకపోతులు, పొట్టేలు, కోళ్లతో ముక్కలు తీర్చుకొని గ్రామ దేవత పోచమ్మ తల్లి కి నైవేద్యం సమర్పించారు. పోచమ్మ తల్లీ గ్రామ ప్రజల పై చల్లని దీవెనలు అందించాలని కోరుకున్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం బంధుమిత్రులను, ఆడపడుచులను పిలిచి పోచమ్మ పండగను ఘనంగా నిర్వహించి మొక్కలు తీర్చుకొని పోచమ్మ ను పూజించడం అనావహితీ గా వస్తున్న ఆచారం. పోచమ్మ కు బోనంతో పూజించడం, నైవేద్యం సమర్పించి, డప్పు వాయిద్యా లతో బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి కొత్త కోరికలతో పోచమ్మను వేడుకుంటారు. గ్రామ యువతీ, యువకులు, ఆడపడుచులు, పిల్లలు,మహిళలు బోనాలతో ఆగరంగా వైభవంగా ఆటపాటలతో బయలుదేరి పోచమ్మకు బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువతీ,యువకులు,మహిళలు పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ప్రవచనాల ఖరీదు ప్రాణాలా..?

ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లో జరిగిన తొక్కిసలాట ఇంకా మరువలేదు.. ఇంకా కండ్ల ముందునే కదలాడుతోంది... 100కు పైగా ప్రాణాలు కోల్పోయారు... ఈ పరిస్థితి నుంచి తేరుకోకముందే మరో ఘటన చోటు చేసుకుంది. బీహార్ లోని జహానాబాద్ జిల్లాలోని ముఖౌడం పూర్ లో బాబా సిద్ధనాథ్ ఆలయం దగ్గర మళ్ళీ తొక్కిసలాట జరిగి ఏడుగురు చనిపోయారు 20 మందికి తీవ్ర గాయాలు అవడం బాధాకరమైన విషయం. ఇది అధికారికంగా వచ్చిన సమాచారం. శ్రావణమాసం సందర్భంగా సిద్ధ నాథ్ ఆలయంలో నిర్వహించిన వేడుకకు భారీగా భక్తులు వచ్చారు. ఈ క్రమంలో అందర్నీ అదుపు చేసేందుకు పోలీసులు లాఠీలకు పని చెప్పారు. దీంతో భక్తులు భయాందోళనలతో పరుగులు తీయడంతో ఘటన చేసుకున్నట్లు కొందరు చెబుతున్నారు. అయితే పూల దుకాణంలో భక్తులు, వ్యాపారస్తులకి మధ్య ఘర్షణ వల్లే తొక్కిసలాట జరిగిందంటూ ఓ ప్రత్యక్ష సాక్షి చెబుతున్నాడు. మన దేశంలో దైవానికి చాలా ప్రాధాన్యం ఉంటుంది. ఆలయాలు దగ్గర ప్రముఖుల ప్రసంగాలు ఇస్తున్నప్పుడు భారతీయులు సాంప్రదాయంగా ముందే ఉంటారు. ప్రత్యేక రోజుల్లో అయితే మరింత మంది భక్తులు కిక్కిరిసిపోయేలా దర్శనాలకు, ప్రవచనాలకు భారీగా తరలి వస్తారు. దీంతో అక్కడ సరైన సౌకర్యాలు కల్పించే పరిస్థితి ఉండకపోవచ్చు. ఘటనలకు కారణం అవ్వచ్చు. బాబాలు, గురువులు, మత బోధకులు సభలు, సమావేశాలు పెట్టినప్పుడు పరిమితిని ఆలోచించాలి. ఎందుకంటే కొన్ని దేవాలయాలు పేరుగాంచి ఉండడం వల్ల అక్కడే సభలు, సమావేశాలు పెట్టేందుకు మత గురువులు, బాబాలు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. మిగతా రోజుల్లో మిగతా ప్రాంతాలలో ఈ అవకాశం ఉంటుందో.. లేదో అనేది భక్తులకు తెలియదు కాబట్టి... ఒకసారి వినాలనే తాపత్రయంతో ఎక్కువ మంది భక్తులు ముందుకు వచ్చే పరిస్థితి ఉంటుంది. సభలు సమావేశాలు ప్రవచనాలు ఏర్పాటు చేస్తున్న రోజు.. అక్కడ పరిస్థితిని బేరీజు వేసుకోవాలి. ఎంతమంది అక్కడికి వస్తే సౌకర్యం వంతంగా జరపగలమో చూసుకోవలసిన అవసరం ప్రవచనాలు చెప్పే బాబాలు, గురువులతో పాటు ఆలయ సిబ్బంది, అధికారులకు ఎంతైనా ఉంది. శ్రావణమాసం ప్రత్యేక రోజు కాబట్టి అక్కడ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అధికారులు, ఆలయ సిబ్బంది లోపాలు కనబడుతున్నాయని నిపుణులు, మేధావులు, విశ్లేషకులు అంటున్నారు. సిద్దనాథ్ ఆలయం దగ్గర సమావేశం పెట్టినప్పుడు అదుపు చేసే పరిస్థితికి మించి జనాలు వచ్చే పరిస్థితిని తీసుకు రావడం... నిర్లక్ష్యానికి కారణమని అంటున్నారు. ఆ ఒక్కరోజు... వచ్చిన కాడికి భక్తులను ముగ్ధలు చేసి, ఆదాయాన్ని, ఆలయం యొక్క ప్రాధాన్యతను బట్టి భక్తులను వేరు చేసే పరిస్థితి కనబడుతోందని వాపోతున్నారు. అధికారుల సమన్వయ లోపం ఉందని ధైర్యంగా చెబుతున్నారు. హత్రాస్ ఘటన జరిగిన తరువాత కూడా తీసుకోవాల్సిన చర్యలు సిద్ధనాథ్ ఆలయం దగ్గర సమావేశానికి ఏమాత్రం తీసుకోలేదని మేధావులు, నిపుణులు, భక్తుల బాధితులు మండిపడుతున్నారు. దేశంలో ఇలాంటి భక్తి ప్రవచనాలు జరుగుతున్న సమావేశాల్లో ప్రాణాల పోతుండడం ఏ మాత్రం సబబు కాదు. బాబాలు గాని, గురువులు గానీ, ప్రవచనాలు బహిరంగ సభలు ఏర్పాటు చేస్తే కచ్చితంగా ఆయా ప్రాంతంలోని పరిస్థితులు, పకృతికి సంబంధించి, అక్కడున్న ఆలయ పరిస్థితిపై అధికారులతో సమీక్షించి కట్టుదిట్టమైన చర్యలను పగడ్బందీగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత గురువులు, బాబాలకు ఎంతైనా ఉంది. బాబాలు గురువులు, దేశవ్యాప్తంగా చేసే కార్యక్రమాల షెడ్యూల్ ముందుగానే తెలియజేస్తే పర్వాలేదు. ఎందుకంటే అన్ని ప్రాంతాలకు వస్తారనే భావన భక్తుల్లో ఉంటుంది కాబట్టి. కొంతమేర సంఖ్య కూడా తగ్గుతుంది. కానీ ఇక్కడ అలా చేయడం లేదు. స్పెషల్ రోజునే ఆ ఆలయానికి స్పెషల్ ఆదాయం వచ్చేలా దేవాలయ ప్రాంగణంలోనే పెట్టడంతో... భక్తుల రద్దీ చూడక తప్పడం లేదు. ఏ ప్రవచనాలైనా, ఏ దైవ సూత్రాలైన విని అనుభూతిని పొందాలి అనే లక్ష్యంతోనే భక్తులు ఉంటారు. ఆ ప్రవచనాలు వినాలని ఆశిస్తారు. బాబాలు అక్కడ భక్తులకు పరిమితం చేసి... మళ్లీ వేరు, వేరు ప్రాంతాలకు మేము వచ్చి భక్తి ప్రవచనాలను తెలియజేస్తామనే విషయాన్ని భక్తులకి పలుమార్లు తెలియజేస్తూ ఉంటే... కొంతమంది ఆ ప్రవచనాలకు, ఆ స్పెషల్ రోజున పెట్టే సమావేశానికి దూరమయ్యా అవకాశం వచ్చేది. తద్వారా ప్రమాదమూ దూరమయ్యేది. సందర్శిత ప్రాంతాలు, దేవాలయాల దగ్గర ప్రసంగాలు, బహిరంగ భక్తి కార్యక్రమాలు గానీ చేపడితే... భక్తుల సౌకర్యం కోసం ఆలయ సిబ్బంది ప్రభుత్వాధికారులు, పోలీసులు సమన్వయంగా అక్కడ పరిస్థితిని సమీక్షించాలి. భక్తుల సంఖ్యను పరిమితం చేసుకోగలిగేలా చర్యలు తీసుకోవాలి. సభకు ఎంత మంది భక్తులు వస్తారని అంచినాను బట్టి ప్రోగ్రామ్స్ ఉండాలి. భక్తులను అదుపు చేసే పనిలో ఆలయ సిబ్బంది మాత్రమే కాదు, ప్రభుత్వ అధికారులు కూడా ప్రయత్నాలు చేయాలి. దైవసభలు సమావేశాలకు పర్మిషన్ ఇచ్చే విషయంలో పగడ్బందీగా వ్యవహరించాలి. పరిమిత సంఖ్య ఉండేలా చూడాలి. కానీ ఇక్కడ అలా ఉండడం లేదు... భక్తుల నుంచి వసూలు చేసే పైసల్ మీద మాత్రమే దృష్టి సాధిస్తున్నారు. ఆలయానికి ఆదాయం వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంకా ఎక్కువ మంది భక్తులు వస్తే ఎక్కువ ఆదాయం వస్తుందని లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ప్రవచనాలు, దైవ కార్యక్రమాలు చేస్తే ఆలయ సిబ్బంది, అధికారుల పాత్ర ఎంతో కీలకం. ఇరువురిలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించిన ప్రమాదానికి అధికారులు, సిబ్బంది కారణం కాక తప్పదు. ఆదాయం మీద దృష్టిని తగ్గించి... ఏ ఆలయం దగ్గరైనా దైవ కార్యక్రమాలు చేస్తే ... అక్కడ అనుకూలంగా లేకపోతే అధికారులు పర్మిషన్ ఇవ్వకూడదు. అక్కడ నిర్వాహకుల లోపాలపై పూర్తి బాధ్యత తీసుకోవాలి. ఘటనకు కారణమైన వారిని భాగస్వాములు చేయాలి. భక్తుల సంఖ్య మించిపోతే ప్రసార సాధనాలు ద్వారా వీక్షించే సదుపాయం కల్పించడం, మరోసారి సమావేశం ఏర్పాటు చేసేలా చేస్తే ఇలాంటి ప్రమాద ఘటనల నుంచి బయట పడొచ్చు. జరిగిన ప్రమాదం పై ఆలస్యం చేయకుండా పూర్తి విచారణ జరిపి, లోపాలను సమీక్షించి బాధ్యులపై కఠిన శిక్షలు తీసుకోవాలి. అప్పుడే కొంతవరకు సమావేశాలో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కొంతమేర ప్రాణ నష్టాన్ని తగ్గించగాల్గుతాం.



**పట్ట. హరనాథ్**

**జర్నలిస్ట్, 8790843009**

## మద్దిగట్ల గ్రామంలో గోకులాష్టమి రోజు శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యం న రెండవ రోజు, శ్రీ కృష్ణ ఊరేగింపు కార్య క్రమం మధ్యాహ్నం 2 నుండి 5 వరకు జరిగింది. గ్రామస్థులు అధిక సంఖ్య లో విచ్చేసి దైవ దర్శనం చేసుకునీ ఊరు ఎరిగింపు లో పాల్గొన్నారు. అతిథులు మాజీ ఎంపీపీ డాక్టర్ రఘు, నాగన్న,బుచ్చిలింగం,సుదర్శన్,కుమ్మరి బాలయ్య,పెద్దమందడి ఏఎస్ఐ హరిచంద్ర గౌడ్, %డ% గ్రామ యాదవులు తిరుపతయ్య, నాగేష్, నాగన్న, కృష్ణయ్య, రాము , సర్పంచ్ బసవ రాజు లు పాల్గొన్నారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మద్దిగట్ల కమిటీ అధ్యక్షుడు , సభ్యులు రాఘవేంద్రాచారి రవి కుమార్, మనోహర్, రమేష్, సుదర్శన్, యాది, శంకర్, మంజుల, సబిత, శిరీష తదితరులు, పాల్గొన్నారు...



# చిన్నారుల నడుమ కాంగ్రెస్ నేత రాయల రాము జన్మదిన వేడుకలు



అక్షర విజేత తల్లాడ:
తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయల రాము జన్మదిన వేడుకలను మంగళవారం సాయంత్రం తల్లాడ ఎస్సీ కాలనీలో చిన్నారుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు హాజరై ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఆయన జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాయల రాము మాట్లాడుతూ తల్లాడ మండల ప్రజలందరి ఆశీర్వాదంతో ముందుకెళ్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. అదేవిధంగా ఉదయం కూడా తల్లాడ పట్టణంలో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. దీంతో ఆయన అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ నిత్యం ప్రజల్లోకి దూసుకెళ్తున్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, హక్కుల హరీష్ రెడ్డి, దూపాటి నాగరాజు, కాలనీ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# వీరాపురం శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ

అక్షర విజేత గద్వాల్
గద్వాల మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీకృష్ణ స్వామి జాతర సందర్భంగా ఆలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు...అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వామివారి రథోత్సవంకి సరితమ్మ చేతులమీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి, సద్దనోంపల్లి గోపాల్,తాటికుంట రాంచంద్రారెడ్డి,నరహరి గౌడ్,నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు,జమ్మిచేడు ఆనంద్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,జయరాముడు,రామకృష్ణ, నాగరాజు,వెంకటేష్, ఎల్కూర్ తిమ్మప్ప గ్రామస్థులు తదితరులు ఉన్నారు



# స్వయంభూ శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలు

అక్షర విజేత మల్దకల్
జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని సద్దనోంపల్లి గ్రామంలో స్వయంభూ శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా ఆలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వామివారి రథోత్సవంకి సరితమ్మ చేతులమీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, సద్దనోంపల్లి గోపాల్,తాటికుంట రాంచంద్రారెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,కుర్తిరావుల చెరువు భగవంతుడు,ఎల్కూర్ తిమ్మప్ప,కర్ణ గ్రామస్థులు తదితరులు ఉన్నారు



### ఉప్పేర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సౌండ్ సిస్టం అడ్వకేట్ ఆది మల్లారెడ్డి ఇవ్వడం జరిగింది

అక్షర విజేత ఉప్పేర్
ఉప్పేరు గ్రామ విద్యాభిమాని విద్యావేత్త నిరంతరం గ్రామ బాగోగులకై పరితపించే యువనేత వృత్తిరీత్యా న్యాయవాది అయిన. మా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామంచి శ్రేయోభిలాషి మల్ రెడ్డి సన్నాఫ్ మునిరెడ్డి మా పాఠశాల స్వరాన్ని..సస గళాన్ని .పెంచే అహుజా సౌండ్ సిస్టం విత్ డిటిఎస్ కోసం 20,000/- వేల రూపాయలను డొనేషన్ రూపంలో ఇవ్వడం..మా ఉపాధ్యాయ బృందానికి అంతటికి పాఠశాల విద్యార్థులకు ఆనందదాయకం ఈ సందర్భంగా వారి దయార్ధ హృదయానికి అర్థం చేసుకునే గొప్ప మనసుకు వారి స్నేహపూర్వక అనుసంధానానికి జోహార్లు అర్పిస్తూ థాంక్యూ సార్.మల్లారెడ్డి మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉప్పేరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తులో ఆదర్శనీయం కావాలని ఎందరికో మీరు ఆదర్శవంతుడిగా నిలుస్తారని కలకాలం అలా నిలవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ.ధన్యవాదములు శుభాభినందనలతో మీ గౌరీశంకర్ ప్రతాప్ సింహా జయరాజ్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం



# నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ఏర్పాటు

**చేయాలని మంత్రులు పొన్నంప్రభాకర్, కోమటిరెడ్డికి వినతి**

**-తెలంగాణ నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న**





అక్షర విజేత ఖమ్మం
నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని హైదరాబాద్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని గత కరీంనగర్ సభలో ఇచ్చిన మాట ప్రకారం మరొకసారి కలిసి విజ్ఞప్తి చేసారు.ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని కూడా మరొకసారి కలిసికార్పొరేషన్ ఏర్పాటుకై మరొకసారి విజ్ఞప్తి చేశారు.రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కూడా కలిసి కార్పొరేషన్ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ రాష్ట్ర కమిటీ.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల వెంకటస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి శ్రీను గౌరవ సలహాదారుడు శ్రీహరి అనంత రాములు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

అక్షర విజేత అయిజ



అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మిఠాయిలు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు మరియు బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసిన చివరికి న్యాయమే గెలిచింది. కడిగిన ముత్యం వలే బయటికి వచ్చిన కవితక్కకు స్వాగత శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గం నాయకురాలు ప్రేమలత పల్లయ్య , జోగులాంబ ఆలయ మాజీ ధర్మకర్త రమేష్ బాబు, రంగు మద్దిలేటి, టౌన్ వీరేష్, రాజు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో వైభవంగా ఊంజల సేవ

అక్షర విజేత గద్వాల్ టౌన్



శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం బీం నగర్ గద్వాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో భాగంగా ఈరోజు ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ మరియు పంచామృత అభిషేకం అష్టోత్తర పూజ మరియు సాయంత్రం ఏడు గంటలకు పుష్పాలతో శ్రీకృష్ణ సహస్రనామార్చన పూజ ఊంజల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.తదుపరి స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.